క్లుప్తంగా

సీపీ సన్మానం

ఖమ్మంక్రైం: ఉద్యోగ విరమణ పొందిన సీపీ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఏఓ షేక్ అక్తరున్నీబే గంను సీపీ సునీల్‌దత్ బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో పూలమాలతో సత్కరించారు. అదే విధంగా ఖమ్మం వనటౌన్ ఏఎస్‌ఐ సీతయ్యను సీపీ కార్యాలయంలో సీపీ సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియడారు. అడిషనల్ డీసీపీ లాఅండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏసీపీ వెంకటేష్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సాధనకు ఐక్య ఉద్యమాలు

ఖమ్మంసహకారనగర్: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు మూడు యూనియన్లు కలిసి ఐక్యం పోరాడుతున్నామని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. ముగ్గురు మంత్రుల సహకారంతో సొసైటీ నిబంధనల ప్రకారం ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం దక్కేవరకు ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. ఉపేందర్, ఉదయ్, రమేష్, జగదీష్, విజేత, కోటేశ్వరరావు, చక్రవర్తి, జానీపాషా, రోజా, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాల్వ మరమ్మతు పనుల పరిశీలన

కూసుమంచి: మండలంలోని రంగుల బ్రిడ్జి సమీపాన సాగర్ ఇన్‌ఫాల్ కాల్వకు ఇటీవల భారీ వరదలతో గండ్లు పడగా, పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం జలవనరుల శాఖ ఇన్‌చార్జ్ ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనులు త్వరగా, నాణ్యతతో పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. డీఈఈ రత్నకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

కామేపల్లి: మండలంలోని 55 చిన్న చెరువులు, కుంటల్లో వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందించిన చేప పిల్లలను బుధవారం మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ సరిత మత్స్యకారులకు పంపిణీ చేశారు.

బీజేపీ సభ్యత్వ నమోదులో 9వ డివిజన్ అగ్రస్థానం

ఖమ్మంఅర్బన్: బీజేపీ సభ్యత్వ నమోదులో నగరంలోని 9వ డివిజన్ అగ్రస్థానంలో నిలవడంతో ఈ ప్రక్రియలో పాల్గొన్న నాయకులను అభినందించారు. ఖమ్మం కార్పొరేషన్‌లోని 60 డివిజన్లలో 3000 సభ్యత్వాలు నమోదు కాగా 9వ డివిజన్ నుంచి 750 సభ్యత్వాలయ్యాయి. ఎడ్ల అశోక్‌రెడ్డి, కుమిలి శ్రీనివాసరావు, దొంగల సత్యనారాయణ పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రానికి నాలుగు రోజుల సెలవు

నేలకొండపల్లి: ముదిగొండ మండలంలోని సువర్ణాపురం వద్ద ఉన్న సీసీఐ కేంద్రానికి నేడు(గురువారం) నుంచి నాలుగు రోజులు సెలవు ప్రకటించారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. బుధవారం తన చాంబర్‌లో వివరాలు వెల్లడించి తిరిగి 4వ తేదీన యథావిధిగా కొనుగోలు జరుగుతాయన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ఖమ్మంరాపర్తినగర్: నగరంలోని డీఆర్ఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన కళాశాలలో ఎయిడ్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ ఎ.సురేందర్‌రావు మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.మోహన్‌రెడ్డి, చైర్మన్ వి.శోభరెడ్డి, కౌన్సిలర్ రుబీనా, సుధాకర్, ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డ్రా

కూసుమంచి: కూసుమంచిలోని ఇందిరా ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయంలో బుధవారం లక్కీడ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది కస్టమర్లకు 25 గ్రాముల చొప్పున సిల్వర్ కాయిన్లను బహుమతిగా అందించారు. ఖమ్మం, సూర్యాపేట జిల్లాల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ అంకుర్ అశోక్ ఓలె పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఇందిరా ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ పి. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

నేలకొండపల్లి: బాణాసంచాల దుకాణాల వద్ద నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎ.నాగరాజు హెచ్చరించారు. నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన బాణాసంచాల దుకాణాలను బుధవారం ఆయన సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

కేసు నమోదు

రఘునాథపాలెం: మండలంలోని పంగిడికి చెందిన సీతారాములను సమీపంలోని మంగ్యాతండాకు చెందిన లింగా అనే వ్యక్తి డబ్బులు విషయంపై ఘర్షణ పడి దాడి చేశాడు. ఈమేరకు బుధవారం బాధితుడు రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్‌షరీఫ్ తెలిపారు.

వెలుగులు నింపే దీపావళి

అమావాస్య చీకట్లను పారదోలేలా తారాజువ్వలు, చిచ్చుబుడ్లు, భూచక్రాలు, విష్ణు చక్రాలు, రాకెట్లు ఒకవైపు.. దీపావళి ధమాకా నలుదిశలా చాటేలా లక్ష్మీబాంబులు, టపాసులు తదితర సామాన్లు మరోవైపు సిద్ధమయ్యాయి. దీపావళిని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రజలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయగా.. కొనుగోలు చేసేందుకు వచ్చే వారితో ఈ ప్రాంతమంతా సందడిగా మారింది. - స్టాఫ్ ఫొటోగ్రాఫర్


ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలు


ఫ్లవర్‌పాట్స్, చిచ్చుబుడ్లు, క్లాసిక్ బాంబ్‌లు, భూచక్రాలు..


దీపావళి సామగ్రి కొనుగోలు చేసి తీసుకెళ్తున్న తండ్రీకూతురు

విద్యా సంస్థల్లో దీపావళి వేడుకలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో దీపావళి పండుగను పురస్కరించుకొని బుధవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాధాన్యతను తెలియజేశారు.


ఖమ్మంఅర్బన్: బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో..


రెజొనెన్స్ శ్రీనగర్‌లో..


స్మార్ట్‌కిడ్జ్‌లో..


సర్వజ్ఞ పాఠశాలలో..

ప్రమిదల సందడి..

దీపావళి అంటే టపాసులతో పాటు వెలుగు జిలుగుల పండుగ. దీపావళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో వివిధ రూపాల్లో ఉన్న ప్రమిదలు, ఆకాశదీపాలు విక్రయాలకు పెట్టారు. కూర్మావతారంలో, కలశం, శంకు తదితర ఆకారాల్లో ఉన్న ప్రమిదలు ఆకట్టుకున్నాయి. అలాగే దేవతామూర్తులు, ఇతర బొమ్మలు చూపరులను అబ్బురపరుస్తున్నాయి. డిజైన్, ఆకారాన్ని బట్టి మార్కెట్‌లో ధరలు ఉన్నాయి. - స్టాఫ్ ఫొటోగ్రాఫర్/ ఖమ్మంగాంధీచౌక్


కూర్మావతారంలో ప్రమిద


శంకువు ఆకారంలో..


కలశం రూపంలో..


నీటి దీపాలు




వివిధ ఆకృతుల్లో ఉన్న దీపాలు, బొమ్మలు


ఖమ్మంగాంధీచౌక్: ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు

రైతులతో అదనపు కలెక్టర్ సమావేశం


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే భూ నిర్వాసితుల ఆర్బిట్రేషన్‌కు అప్‌లై చేసిన రైతులతో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి సమావేశం నిర్వహించారు. బుధవారం తన చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో భూ నిర్వాసిత రైతుల నష్ట పరిహారం పెంపుదల, సర్వీస్ రోడ్లు, అండర్‌పాస్‌లు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కాసరా రాజశేఖర్‌రెడ్డి, దొబ్బల వెంగళరావు, మేడా గోపాలకృష్ణ, బాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన డీలర్లు

జిల్లాలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాసరెడ్డిని ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్.జానిమియా, నాయకులు దొండ దుర్గయ్య, ఇబ్రహీం, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

తిరుమలాయపాలెం: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యాన బుధవారం డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలుకావట్లేదని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరరావు అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బానోత్ శంకర్, మండల కార్యదర్శి పులుగుజు వెంకటస్వామి, వల్లపూడి వెంకయ్య, హనుమంతరావు, కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, రాయిండ్ల చిరంజీవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

సత్వర న్యాయానికి లోక్ అదాలత్


గువ్వలగూడెంలో అవగాహన కల్పిస్తున్న నాగమణి

నేలకొండపల్లి: సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని పారా లీగల్ వలంటీర్ కొలిపాక నాగమణి సూచించారు. మండలంలోని గువ్వలగూడెంలో ఉచిత న్యాయ సాయంపై బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన న్యాయ సలహాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సాయాన్ని అందించనున్నట్లు తెలిపారు.

ఓవరాల్ చాంపియన్‌గా గురుకుల విద్యార్థులు


బహుమతులతో విద్యార్థులు

కూసుమంచి: మండలంలోని పాయకన్‌గూడెంలో గల మహాత్మాపూలే గురుకుల విద్యార్థులు గత మూడు రోజులుగా మధిరలో జరుగుతున్న బీసీ గురుకుల స్పోర్ట్స్ మీట్ అండర్–14 విభాగంలో సత్తా చాటారు. కబడ్డీ, అథ్లెటిక్స్, పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని ఓవరాల్ చాంపియన్లుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. వీరిని బుధవారం గురుకులాల ఆర్సీడబ్ల్యూఓ రాణి, డీసీఓ జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ మల్లయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఖమ్మంఅర్బన్: యూటీఎఫ్ ఖమ్మం అర్బన్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూటీఎఫ్ భవన్‌లో జరిగిన మహాసభలో జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎస్.నర్మదా, ప్రధాన కార్యదర్శిగా బియ్యాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా ఎండీ ఆదిల్, పి.విరిత, కోశాధికారిగా బి.వెంకటేశ్వర్లు, ఆడిటర్‌గా టి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పి.వెంకటేశ్వర్లు జేఎల్, టి.అచ్చారావు, ఎ.నాగమోహిని, పి.లూర్థుమేరీ, బి.నాగేశ్వరరావు, బి.భాస్కర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం వీరిచే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

తిరుమలాయపాలెం: కర్ణాటక ప్రభుత్వం తరహాలో తెలంగాణలోనూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎమ్మార్పీఎస్ పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ వంగూరి ఆనందరావుమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో కొండ్రు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ గ్రామసభలో ఆయన మాట్లాడారు. విద్యా ఉద్యోగ నియామకాల్లో ఏబీసీడీల వర్గీకరణ జీఓ అమలులోకి వచ్చిన తర్వాతనే నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్లాలని నినాదాలు చేశారు. అలా చేయకపోవడంతో ఇటీవల జరిగిన డీఎస్సీ నియామకాల్లో మాదిగ ఉపకులాల ప్రజలకు తీవ్రనష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రు రామదాసు, మహేష్ కొండ్రు ఉపేంద్ర, కృష్ణయ్య, కొండ్రు అనిల్, ధర్మయ్య మాదిగ, సుగుణమ్మ, మరియమ్మ, మంగమ్మ పద్మ, ఎల్లమ్మ, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: మండలంలోని గూడురుపాడులో ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ రాజకీయ శిక్షణా తరగతుల నిర్వహణకు సంబంధించిన పోస్టర్లను సీపీఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 3న ఏదులాపురంలో ప్రారంభమయ్యే ఈ శిక్షణా తరగతుల్లో యువతకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారం కోసం అనుసరించాల్సిన ఉద్యమాలు, నేటి రాజకీయ పరిస్థితుల్లో యువత పోషించాల్సిన పాత్రపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపాటి అప్పారావు, మహేష్, రామ్, లూరి నవీన్, తమ్మిశెట్టి అబ్బాస్, లక్ష్మీనారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల రక్షణకు కృషి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బాలు

తిరుమలాయపాలెం: భూగర్భ జలాల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా భూగర్భ జల అధికారి బాలు అన్నారు. బుధవారం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్(ఎయిడ్), జిల్లా భూగర్భ జల శాఖ ఆధ్వర్యాన భూ గర్భ జలాల వినియోగం నిర్వహణ పెంపుదల, రీచార్జ్ పద్ధతులపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వర్షపు నీటిని, ఇళ్లల్లో వాడిన నీటిని గుంతలు, కందకాలకు మళ్లించేలా చూడాలన్నారు. అనంతరం ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ మాట్లాడుతూ.. మండలంలో 17 వేలకు పైగా ఇళ్లు ఉన్నాయని, కానీ కేవలం 6వేల ఇళ్లలో మాత్రమే ఇంకుడుగుంతలు నిర్మించారని, లేనివాళ్లు స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ గారికి దరఖాస్తు ఇస్తే ఉచితంగా ఇంకుడుగుంత నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ.వీ.రామకృష్ణ, ఎయిడ్ డైరెక్టర్ వాణి హరిప్రసాద్, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధికారులు విష్ణు, నరేష్,ధరమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కూసుమంచి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పలువురు నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం వైద్యపరంగా పేదలకు ఆదుకునేందుకు చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, నాయకులు కొరివి వెంకటరత్నం, ఎడవెల్లి రాంరెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, కంచర్ల జీవన్‌రెడ్డి, పెంద్ర అంజయ్య, మొక్కా ఉపేందర్, శేఖర్‌రెడ్డి, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం ప్రారంభం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్‌లోని చైతన్యనగర్‌లో శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అన్నదాన మందిరాన్ని బుధవారం మేయర్ పునుకొల్లు నీరజ, హరిప్రసాద్ నంబూద్రి కేరళ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే శ్రీ ధర్మశాస్తా దేవాలయం పనులు పూర్తికానున్నట్లు తెలిపారు. అనంతరం సుమారు 650 మాలధారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాసతీష్, ట్రస్టు ఉపాధ్యక్షులు పొన్నం వీర వసంత కుమార్, ట్రస్టు కార్యదర్శి అట్లూరి మధు, కోశాధికారి టీ.వీ.పుల్లంరాజు, సభ్యుడు సరిపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని అభినవ్ కాన్సెప్ట్ స్కూల్‌లో బుధవారం తపాలా శాఖ ఆధ్వర్యాన విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'అవినీతి రహిత భారతదేశం'అనే అంశంపై చర్చ జరిపి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మేఘనా సాయి, అంజని, శ్రీవాత్సవ్‌లకు ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎం.వీరభద్రస్వామి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో డిప్లొమా ఫ్రెషర్స్ డే

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ డిప్లొమా కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యకు ఆటంకం కలగకుండా ఉండాలన్నారు. తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు జి.ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, ఎస్.శ్రీనివాసరావు, జె.రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్, డిప్లొమా ఇన్‌చార్జ్ ఎండీ.జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం సొసైటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రాజేశ్వరపురం పీఏసీఎస్ సీఈఓ బి.వీరబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, డైరెక్టర్లు దండా రంగయ్య, పుసులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజారాంపేట సొసైటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కేంద్రాన్ని చైర్మన్ బాలాజీ ప్రారంభించారు. అదేవిధంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కేంద్రాన్ని చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. కార్యదర్శి నాగేశ్వరీ, పైనంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జున్‌రావు, సూపర్‌వైజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.